# రైతుల కష్టం తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## రైతులకు అండగా నిలబడే నాయకుడు చంద్రబాబు : ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు,పెన్ పవర్,ఆగష్టు 02,**

రైతు కుటుంబంలో పుట్టిన నాయకుడు, రైతులకష్టం తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు.రాష్ట్రంలోని రైతుల కష్టాలు తీర్చడానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.20వేలలో మొదటి దఫా రూ.7వేలు రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేసినట్లు చెప్పారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ యోజన కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ పుట్టిందే రైతులు,పేద ప్రజల కష్టాలు తీర్చడానికేనని,రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయాన్ని, యాంత్రీకరణను ప్రోత్సహించే ఉద్దేశంతో గతంలోనే డ్రిప్ ఇరిగేషన్ పరిచయం చేశారని, యంత్రాలను రైతులకు అందుబాటులోకి తెచ్చారన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా మామిడ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రూ.4వేలు టన్నుకు రాయితీ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. మామిడి రైతులకు అన్యాయం చేయాలని జిల్లాలోని కొంతమంది కుట్రలు పన్నారని, పరిశ్రమల యాజమాన్యాలను బెదిరించారని,అయినా ప్రభుత్వం రైతులకు న్యాయం చేసే దిశగా ముందడుగు వేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు మామిడి గుజ్జు పరిశ్రమల వారు తోతాపురికి కిలో రూ.8 ఇవ్వాలన్నారు. రైతులకు అన్యాయం చేసే పరిశ్రమలపైన ఖచ్చితంగా కఠిన చర్యలు





తీసుకుంటామని, అవసరమైతే కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తోందన్నారు.సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే డీఎస్సీ పరీక్షలు నిర్వహణ,దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు,తల్లికి వందనం అమలు చేశామని,నేడు రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సుప్రయాణం శ్రీశక్తి ప్రారంభిస్తామన్నారు. కౌలు రైతులకు రెండు దఫాలుగా నిధులు అందజేయడం జరుగుతుందన్నారు. మిగిలిన హామీలను రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు.అన్నదాత సుఖీభవ నిధులు జమ చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని.. రైతులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి 20,658 రైతులకు సంబంధించి రూ.7.52 కోట్ల అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ నిధుల మెగాచెక్కును రైతులకు పంపిణీ చేశారు. ఇంతకుముందు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని తెదేపా,జనసేన, భాజాపా నాయకులు వివరించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద,మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు,మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్,డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి,తెదేపా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, కూటమి నాయకులు సురేంద్ర కుమార్, సుబ్బానాయుడు, రఘు,కోదండయాదవ్, శశికర్ బాబు, వెంకటేష్ యాదవ్, మోహన్ రాజ్, జయచంద్ర నాయుడు, అనురాధ,మోహన్, అట్లూరి శ్రీనివాసులు, ఆరణి కవిత, వ్యవసాయశాఖ ఏడీ ఉమా,మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్,ఏఓ వేణుగోపాల్,ఎంపీడీవో శిరీష,తహాశీల్దారు కులశేఖర్,రైతుసంఘం నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## కుప్పం నుండి ఇచ్చాపురం రాజ్యాంగ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి



**పలమనేరు,పెన్ పవర్, ఆగష్టు 02**

ఆగస్టు 3వ తేదీ నుండీ ప్రారంభం కానున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్రని జయప్రదం చేయాలని రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తులిబిల్లి అశోక్ బాబు, రాజ్యాంగ అనువాదుకులు దాసరి చెన్నకేశవులు,కేపీ చంద్రకుమార్ మాల జేఏసీ రాష్ట్ర నాయకులు,బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్పలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తులిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ..రాష్ట్రంలోని ప్రజలందరికీ రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయాలని, రిజర్వేషన్ వర్గీకరణ క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ,ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ శాతం అమలు చేయాలని,ఎస్సీలకు రిజర్వేషన్ శాతం పెరిగిన జనాభాకు 20 శాతం పెంచాలని,దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని,దళితుల మీద జరుగు తున్నటువంటి దాడులను వ్యతిరేకించాలని, యావత్ ఆంధ్ర రాష్ట్ర మొత్తాన్ని చైతన్యం చేయడానికి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభిస్తున్నామని అన్నారు.ఈయాత్రకు యావత్ రాష్ట్రంలోని నాయకులందరూ పాల్గొనాలని,అన్ని జిల్లాల్లోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని తెలుగులోకి అనువదించిన డాక్టర్ చెన్నకేశవులు రాజ్యాంగం యొక్క హక్కులు విధులు రాజ్యం యొక్క విశిష్టతను యావద రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం స్థానిక మాల,రామకుప్పం మండల అధ్యక్షులు రమణ మరియు పెద్ద ఎత్తున దళితుల పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ యాత్రని జయప్రదం తెలియజేయాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర రోడ్లు, భవనాల శాఖ మాత్యులు గట్కారికి ఘనంగా వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**రేణిగుంట/పెన్ పవర్/ఆగస్టు 02**

తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తిరిగి వెళుతున్న సందర్భంగా కేంద్ర రోడ్లు, భవనాల శాఖ మాత్యులు నితిన్ ఘట్కారి కి రేణిగుంట విమానాశ్రయం నందు మర్యాదపూర్వకంగా కలిసి న జిల్లా కలెక్టర్, శ్రీకాళహస్తి ఆర్టిఓ శ్రీకాళహస్తి ప్రసిద్ధి చెందిన కలంకారి శాలువాతో సన్మానించి శ్రీకాళహస్తి స్వామి అమ్మవారి చిత్రపటం అందించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. అలాగే నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి కేంద్ర మంత్రి గట్కారికి వినతిపత్రం సమర్పించారు.

## శ్రీకాళహస్తిలో 27 వేల కుటుంబాలకు అన్నదాత సుఖీభవ



**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 2 :**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ కింద 27 వేల పై చిలుకు కుటుంబాలకు రూ.19.27 కోట్ల నిధులు విడుదల చేసినట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. శనివారం శ్రీకాళహస్తిలోని ఏపీ సీడ్స్ వద్ద అన్నదాత సుఖీభవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, ఏపీజీబీసీ చైర్పర్సన్ సుగుణమ్మ పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ముందే వచ్చింది అన్న భావనలో రైతులు ఉన్నారని వక్తలు తెలిపారు.

## తల్లి పాలే శ్రేష్ఠమైన ఆహారం: సిడిపిఓ మెహబూబి

**గూడూరు, పెన్ పవర్, జూలై 2**

గూడూరు మండలంలోని చెన్నూరు-2వ హరిజనవాడ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి మాట్లాడుతూ, తల్లి ముర్రిపాలు పుట్టిన బిడ్డకు టీకా లాంటివిగా పనిచేస్తాయన్నారు. పౌష్టికాహారం తల్లి, బిడ్డ ఆరోగ్యానికి కీలకమని, అంగన్వాడీల్లో అందించే ఆహారాన్ని వినియోగించుకోవాలన్నారు. అనంతరం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పి.శివజ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు మేరీ ప్రసన్న, జ్యోతి, కామాక్షమ్మ, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.




## ఉపాధికి కూలీల పొట్టగొడుతున్న ఉపాధి సిబ్బంది -పట్టించుకోని అధికారులు



**సీతారాంపురం పెన్ పవర్ ఆగస్టు 02**

గ్రామీణ ప్రాంత పేద ప్రజల వలసలను నివారించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెడితే సీతారామపురం మండలంలోని ఉపాధి కార్యాలయ సిబ్బంది మాత్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు తూట్లు పొడుస్తూ గ్రామీణ ఉపాధి హామీ కూలీల కడుపు కొడుతున్నారు. సీతారామపురం మండలంలో వివరాలు ఇలా ఉన్నాయి. సీతారామపురంలోని జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సిబ్బంది కూలీల వేతన విషయాలలో కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వినికిడి వినిపిస్తోంది. వారు తమకు ఇష్టం వచ్చిన సమయంలో కార్యాలయానికి వచ్చి తమకు అనుకూల సిబ్బందికి అనుకూలంగా వ్యవహరిస్తూ కొంతమంది క్షేత్ర సహాయకులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. తమ మాట వినని క్షేత్ర సహాయకులు తమ పరిధిలోని ఉపాధి కూలీలకు పనులు కల్పిస్తే ఎన్నో వంకలు చెబుతూ ఎం బుక్ రికార్డు లు నమోదు చేయుటలో జాప్యం చేస్తున్నారని, కొన్నిసార్లు ఎం బుక్ నమోదు చేయకుండా పక్కన పడేయడంతో కొన్ని వారాల పాటు కూలీలు తమ వేతన నగదును కోల్పోవాల్సి వచ్చింది. అంతేకాకుండా ప్రతి వర్క్ కు ముందుగానే 20 శాతం లంచాలను సమర్పిస్తేనే ఎం బుక్ నమోదు చేసి ఆన్లైన్ లో బిల్లు పెడతామని క్షేత్ర సహాయకులపై ఒత్తిడి తీసుకురావడంతో దిక్కుతోచని స్థితిలో ఫీల్డ్ అసిస్టెంట్లు లబోదిబోమంటున్నారు. కొన్ని సందర్భాలలో కూలీల వద్ద నుండి నగదు వసూలు చేసి సిబ్బందికి ఇచ్చినా ప్రభుత్వం కేటాయించిన వేతనంలో కనీసం సగం వేతనం కూడా వేయకపోవడంతో కూలీలు తీవ్ర క్షేత్ర సహాయకులపై తీవ్ర ఆగ్రహానికి లోనవుతున్నారు. ఉపాధి పనికి వెళ్లి రెక్కలు ముక్కలయ్యేలా పనిచేసి అధికారులకు లంచాలు ఇచ్చినా పూర్తిస్థాయిలో వేతనాలు వేయకపోవడంతో ఉపాధి కూలీలు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఈ విషయమై పలుమార్లు ఉన్నతాధికారులకు తెలియజేసినా ఉపాధి కార్యాలయ సిబ్బంది ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం, నివేదికలు అందిస్తూ ఉపాధి కూలీలపై తమ పగ తీర్చుకుంటున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే తమ విధులను సక్రమంగా నిర్వహించలేమని, కూలీలకు పనులను కల్పించలేమని క్షేత్ర సహాయకులు కొందరు వాపోతున్నారు. ఎప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఉపాధి సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకుని ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని కూలీలు కోరుతున్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం.



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 2**

తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిదని అది వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని కావలి ఐ.సి.డి.ఎస్, సి డి పి ఓ సౌజన్య పేర్కొన్నారు. పట్టణంలోని ముసునూరు ఎస్సీ సెంటర్ అంగన్వాడి కేంద్రాల సముదాయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ గర్భవతులుగా ఉన్నప్పుడు సమతుల్యమైన ఆహారం తీసుకొని బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే ముర్రుపాలను వెంటనే బిడ్డలకు తాపించాలని తెలిపారు. ముఖ్యంగా మాంసకృతులు విటమిన్స్, మినరల్స్, ఆకుకూరలు, పాలు, పళ్ళు, అధికంగా తీసుకోవడం ద్వారా తల్లులకు సమృద్ధిగా పాలు ఉంటాయని పేర్కొన్నారు. సూపర్వైజర్ సుభాషిని మాట్లాడుతూ తల్లులు డబ్బా పాలకు ఇతర పాలకు కాకుండా తల్లిపాలు బిడ్డలకు ఇవ్వడం ద్వారా వ్యాధులకు దూరంగా ఎదుగుతారని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు తల్లులకు గర్భవతులకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పిస్తూ వాటిని ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ఎం శివలీల, ఈ రమాదేవి, ప్రభావతి ,ఎం సుశీల కుమారి, సుకన్య, మహిళా సంరక్షణ అధికారి సిహెచ్ పుష్పలత, ఏఎన్ఎం సిహెచ్ బేబీ రాణి, మరియు ఆశ వర్కర్ పి సులోచన, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలు

**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 2**

మువ్వన్నెల జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య 149వ జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని డాక్టర్ యన్. ప్రభాకర్ నాయుడు హాస్పిటల్ లో వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. ముందుగ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ యన్ ప్రభాకర్ నాయుడు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాష మాట్లాడుతూ పింగళి వెంకయ్య 2-8-1876 వ సంలో కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలో భట్ల పెనుమర్రు గ్రామములో హనుమంత రాయుడు, వెంకటరత్నమ్మ, దంపతులకు జన్మించారని అద్వితీయమైన మేధస్సుతో మన భారత దేశానికి, అపరిమిత మైన సేవలు అందించారని ప్రేమను పెంచు పదిమందికి పంచు అనే వినాదముతో మన దేశానికి ఎన్నో విశిష్ట సేవలు అందించారని అన్నారు. జాతీయ జెండాలో ప్రతి భారతీయుని ఆత్మభిమానం కనపడుతుంది అని వారిని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని కోరారు. వారి సేవలను ప్రభుత్వం గుర్తించి 2016 సం,, లో ఆకాశవాణి కేంద్రంనకు పింగళి వెంకయ్య పేరును ప్రకటించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ ఎంవీ ప్రసాద్ రావు, మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటి మొఘల్ సలీమ్ బేగ్, హ్యాపీసేవా



సంస్థ ఘని బాష, సంయుక్త సేవా సంస్థ జి. సురేంద్ర, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ డి. మధుసూదన్ రావు, లోక్ సత్త మాలకొండ రెడ్డి, దివ్యాంగుల నేస్తం మాల్యాద్రి, జాగోసంస్థ షేక్ జమీర్, టైం టు హెల్ప్ నందిపాటి రమేష్, షేక్ రఫీ అహమ్మద్ ఎంపీజే, అభ్యుదయ చారిటబుల్ ట్రస్ట్ %ఆ%.ఖాదర్ బాష, సామాజిక సేవకులు ఎల్ ఐ సి మహబూబ్ బాష, ప్రభాకర్, దేవరకొండ విజయ్, నాగరాజు ఘంటసాల రామచంద్రయ్య, మరియు%ఆష్టం%, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జయప్రదం చేయండి ఎర్ర దండును

### మించల శివ కుమార్ పిలుపు



**శ్రీకాళహస్తి పెన్‌పవర్ , ఆగస్టు 2**

శ్రీకాళహస్తి ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు సూళ్లూరుపేటలో ఎర్ర దండు ప్రదర్శనను బహిరంగ సభను జయప్రదం చేయాలని శివకుమార్ కార్మికులకు కర్షకులకు ఉపాధి హామీ కూలీలకు వ్యవసాయ కార్మికులకు రైతులకు మహిళలకు పిలుపునివ్వడం జరిగింది, ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి ఎర్రజెండా తిరుపతి రెండవ మహాసభలకు అతిరథ భూ పోరాట రథసారథులు సిపిఐ జాతీయా కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ కే నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ ఎక్స్ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి హరినాథ్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జెల్లీ విల్సన్ మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఏ రామానాయుడు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి మురళి పార్టీ ప్రజాసంఘాల జిల్లా నాయకులు పాల్గొని ప్రజా సమస్యల పైన కార్యచరణ రూపుదిద్దుకునే మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలసిందే!

### మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి




**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 02**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన హౌసింగ్ కార్యక్రమంలో భాగంగా పేద ప్రజల గృహ నిర్మానాలను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అధికారులను ఆదేశించారు. మునిసిపల్ పరిధిలోని వార్డు సచివాలయాల సెక్రెటరీలు మరియు పలమనేరు హౌసింగ్ డిపార్ట్మెంట్ సిబ్బందితో శనివారం సమీక్షా సమావేశము నిర్వహించారు.హౌసింగ్ ప్రోగ్రాంకు సంబంధించి ఇంకనూ గృహ నిర్మాణాలు పూర్తి కాని వారిచే నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయవలెనని,వివిధ స్టేజిలలో ఉండి గృహనిర్మాణాలు పూర్తి చేయని లబ్దిదారులకు తగిన సూచనలు, ఆదేశాలు ఇచ్చి నిర్మాణాలు పూర్తి చేయించాలన్నారు. ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని లబ్దిదారుల జాబితా సిద్ధంచేసి సదరు లబ్దిదారులకు కేటాయించిన హౌసింగ్ ప్లాట్ ను రద్దు పరచుటకు ఉన్నతాధికారులకు సిఫారసు కూడా చేయాలన్నారు. అనంతరం పట్టణము లోని ఆస్థి పన్నులకు సంబంధించి ఇంకా పన్ను పరిధిలోకి రాని ఆస్థులను,ఖాళీ స్థలాలు మరియు ప్రభుత్వ భవనాలకు ఆస్థి పన్ను మదింపు చేయవలసినదిగా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు,మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్,అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, టిపిఎస్ ఇందిర,మెప్మా బాబా పురపాలక సంఘ సిబ్బంది,అన్ని వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకంతో సర్వేపల్లిలో 28 వేల మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం.

## ప్రజా పాలనలో ఆనందంగా అన్ని వర్గాల ప్రజలు -సర్వేపల్లి శాసనసభ్యులు.... సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి







**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 02**

వెంకటాచలం సమీపంలోని ఎర్రగుంటలో ఉన్న కమ్యూనిటీ హాలులో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ తొలివిడత కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.... అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ తొలివిడత కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది. సర్వేపల్లి నియోజకవర్గంలో 28 వేల మంది రైతు కుటుంబాలు మూడు విడతల్లో రూ.56 కోట్ల లబ్ధి చేకూరనుంది. మొదటి విడతలో రూ.18 76 కోట్లు జమయింది. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా తొలి విడతలో 1.95 లక్షల మంది రైతులు రూ.131 కోట్లు లబ్ధి పొందారు. మూడు విడతలు కలిపి జిల్లాలోని రైతుల అకౌంట్లలో రూ.380 కోట్లకు పైగా జమ కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 46.50 లక్షల మంది రైతులకు మూడు విడతల్లో రూ. 8500 కోట్లకు పైగా లబ్ధి చేకూరనుండగా ఈ విడతలో రూ.2325 కోట్లు జమయింది. గతంలోనూ కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇస్తుండగా వైసీపీ సర్కారు కేవలం రూ.7500 కలిపి రూ.13,500 మాత్రమే ఇచ్చారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.6 వేలకు రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రెట్టింపు లబ్ధి చేకూరుతుండగా, తల్లికి వందనం పథకాన్ని ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ వర్తింపజేస్తున్నాం. పింఛన్ ని కూడా ఒకేసారి రూ.4 వేలకు పెంచాం. వైసీపీ ప్రభుత్వానికి రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పెంచేందుకు ఐదేళ్లు పట్టింది. గత ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పీఎం కిసాన్ తప్ప మిగిలిన పథకాలన్నింటిని పక్కన పెట్టి వ్యవసాయ శాఖను మూతేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 297 మంది రైతులకు రూ.2.42 కోట్ల విలువైన స్ప్రేయర్లు, రొటావేటర్లు, గ్రాస్ కట్టర్లు తదితర పరికరాలు అందించాం..రైతులకు రూ. 1.35 కోట్ల సబ్సిడీ లభించింది. వైసీపీ పాలనలో స్ప్రేయర్లు లేవు..రొటావేటర్లు లేవు..కల్టివేటర్లు లేవు..మైక్రో ఇరిగేషన్ లేదు,మెకనైజేషన్ లేదు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో దేశమంతా అమలయ్యే పథకాలను కూడా ఏపీలో ఆనవాళ్లు లేకుండా చేశారు. వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వైసీపీకి రైతుల గురించి మాట్లాడే అరత లేదు. గతంలో రైతు రథం పథకం ద్వారా రూ.1.50 లక్షల సబ్సిడీతో చిన్న ట్రాక్టర్, రూ.2 లక్షల సబ్సిడీతో పెద్ద ట్రాక్టర్ లను అందించాం. రైతురథం పథకం ద్వారా రాష్ట్రంలో 23500 మంది రైతులు లబ్ధి పొందారు. వైసీపీ హయాంలో రైతు రథం పథకాన్ని కూడా ఎత్తేశారు. వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్%ఇ%బీ శాఖలతో పాటు వ్యవస్థలన్నింటిని కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది. ధాన్యం సేకరణకు సంబంధించిన నగదును రైతుల అకౌంట్లలలో 24 గంటల్లోనే జమ చేస్తున్నాం. జగన్ రెడ్డి అధికారంలో నుంచి దిగిపోతూ రూ.1.30 లక్షల కోట్ల బాకీలు పెట్టేసిపోయారు..ఆ అప్పులను కూటమి ప్రభుత్వం తీరుస్తోంది. ఆర్థిక సమస్యలన్నింటిని కూటమి ప్రభుత్వం తట్టుకుని ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానుంది. సోమశిల జలాశయానికి రోజుకి ఒక టీఎంసీ కృష్ణా జలాలు వస్తుండటం శుభపరిణామం, ఈ ఏడాది కూడా సోమశిలతో పాటు కండలేరు జలాశయాలను పూర్తి సామర్థ్యంతో నింపి రెండు పంటలకు నీళ్లు అందించాల్సిన బాధ్యత మా అందరిపై ఉంది. పై కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యావారిపల్లి లో తల్లిపాల వారోత్సవాలు...

### ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ షాను



**అయ్యావారిపల్లి, (పెన్ పవర్) ఆగస్టు 02**

మండలంలోని అయ్యావారిపల్లి ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడిఎస్ సూపర్వైజర్ షేక్ షాను మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అన్నారు. నవజాత శిశువులకు తల్లిపాలు దివ్య ఔషధమని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలను పట్టించి ఆరు నెలల వరకు తల్లిపాలను క్రమం తప్పకుండా తాగించాలన్నారు. అనంతరం తల్లిపాలను ప్రోత్సహించే పోస్టర్లను ప్రదర్శించి పాటలతో తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, రత్తమ్మ మస్తాన్బీ, రాధ, తల్లులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 2**

తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తి రూరల్ మండలం జగ్గరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిటీ అధ్యక్షుడు మేనేజ్మెంట్ న్యూట్రిషన్ సంయుక్త ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే మురిపాలు తాగించవలెనని ఆపాలతోనే బిడ్డకు ఆరోగ్యమని తెలిపారు, కమ్యూనిటీ బేస్డ్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లక్ష్మీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటేనే బిడ్డకు పాలు సమృద్ధిగా ఇవ్వగలరని తెలిపారు, అందుకే బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతారని తెలిపారు, అంగన్వాడీ టీచర్ బుజ్జమ్మ బాలింతలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# 4 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొన్న శశిరేఖ కు ఘన సన్మానం



**అల్లూరు: పెన్ పవర్- ఆగస్టు 2**

అల్లూరు మండల పరిధిలోని ఇసుకపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి 4 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొన్న మార్గదర్శి అల్లూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కుమారి దర్శిగుంట శశిరేఖ ని శనివారం కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ మృదుల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బళ్ళారి రాఘవ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ దర్శిగుంట శశిరేఖ.



**అల్లూరు: పెన్ పవర్ -ఆగస్టు 2**

అల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం బళ్ళారి రాఘవ 144 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి మండల పరిషత్ చైర్మన్ దర్శిగుంట శశిరేఖ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ మృదుల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తికి ఆర్థిక సాయం అందజేత....

### మండల వైయస్సార్సీపి అధ్యక్షుడు చింతం రెడ్డి సుబ్బారెడ్డి.....



**సీతారాంపురం పెన్ పవర్ ఆగస్టు 02**

మండలంలోని సోంపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గొల్లపల్లి సురేష్ కుటుంబానికి శనివారం మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు చింతం రెడ్డి సుబ్బారెడ్డి రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. సురేష్ కుటుంబానికి వైఎస్ఆర్సీపీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, మండల వైఎస్ఆర్సీపీ నాయకులు పొట్టి రామచంద్రయ్య, పాలకొలను వెంకటరెడ్డి, బాలినేని పెద్ద మాబయ్య, మేడి బోయిన దుగ్గయ్య, డేవిడ్, రమణయ్య ఖాజావలి తదితరులతో పాటు సోంపల్లి యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి




**గూడూరు, పెన్ పవర్, జూలై 2**

స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గూడూరు నగర వీధుల్లో పర్యావరణ ర్యాలీ జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ఒక్కొక్కరూ ఒక్కో మొక్క నాటి పెంచాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి సహకారంతో పాఠశాల ద్వారా విద్యార్థులకు 1000 మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు కేవలం నాటడమే కాక వాటిని పరిరక్షించే బాధ్యతను కూడా విద్యార్థులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ భవాని, సునీల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పద్మయ్య, ఉపాధ్యాయులు మల్లికార్జున, గురుప్రసాద్, శశి, సంధ్య, శివరంజని, ప్రవీణ, కోటేశ్వరి పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్ర జయప్రదం చేయండి..ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

**గూడూరు, పెన్ పవర్, జూలై 3**

భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ నెల 3న ఇచ్చాపురం నుంచి కుప్పం వరకు ప్రారంభమవుతున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపునిచ్చింది. కోటలో నిర్వహించిన సమావేశంలో సమితి అధ్యక్షులు మీజూరు మాధవ్ మాట్లాడుతూ, మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని మాల సమాజానికి తెలియజేయడానికే ఈ యాత్ర చేపట్టామని తెలిపారు. విభజించి పాలించాలనే తత్వంతో ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటితంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల మల్లికార్జున రావు, పనబాక హేమంత్, కర్లపూడి వెంకట రమణయ్య, దాసరి అశోక్ కాంబ్లె తదితరులు పాల్గొన్నారు.



# అర్ధ సంవత్సర నేర సమీక్ష- సమావేశంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్








**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 02**

టైం ఉన్నప్పుడే కష్టపడి పని చేస్తే... విధి నిర్వహణలో ఉన్నత స్థాయికి వెళతారని అర్ధ సంవత్సర నేర సమీక్ష- సమావేశంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్. అన్నారు అర్ధ సంవత్సరం నేర సమీక్ష- సమావేశం పద్మవతి మహిళా యూనివర్శిటీ లో సావేరా గెస్ట్ హౌస్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ . నేర సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రధానంగా గ్రేవ్ కేసులు, ఎస్సీ, ఎస్టీ కేసులు, హౌస్ బ్రేక్ కేసులు, వైట్ కాలర్ నేరాలు పైన,మర్డర్ ఫర్ గేయిన్ కేసులు, రోడ్డు యాక్సిడెంట్ కేసుల పైన, డ్రంక్ అండ్ డ్రైవ్, కోర్టు మోనటరింగ్,

ఎన్ డిపిఎస్,ఈగల్ క్లబ్స్ ఏర్పాటు, సైబర్ నేరాల పై అర్ధ సంవత్సర నేరసమీక్షా సమావేశం లో సమీక్షించారు.పోలీసు అధికారులకు నూతన చట్టాల పై ప్రతి సబ్ డివిజన్ లో ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ తో అవగాహన కల్పించారు.అంతేకాకుండా మెడికో లీగల్ కేసులపై శ్రీ ఎస్.వి.ఆర్. ఆర్. రుయా హాస్పిటల్ ఫోరెన్సిక్ మెడిసన్ హెచ్. ఓ.డి. డాక్టర్ శ్రీనివాస నాయక్ తోపాటు డాక్టర్ శ్రీ. రామ్మోహన్ రావు గారి తో పోలీసు సిబ్బంది కి అవగాహన కల్పించారు.దీనికితోడు రీజనల్ ఫోరెన్సిక్ లేబరేటరీ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ తో ఎదైన మర్డర్ కేసు జరిగినప్పుడు కాని, దొంగతనం జరిగినప్పుడు సాక్షాలను ఎలా సేకరించాలనే దానిపై పోలీసు అధికారులకు నేర సమీక్ష సమావేశం లో అవగాహన కల్పించారు.

**గ్రేవ్ కేసులు:-** తగ్గించే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. గతంలో గ్రేవ్ కేసులకు ఛేదించేందుకు ఒక ప్రణాళిక వేసుకోవాలని అలా ప్రాణాలకు వేసుకున్నప్పుడు ఎంత పెద్ద కేస్ అయినా చేదించవచ్చు అన్నారు. ఇప్పటికైనా గ్రేవ్ కేసులు పై ప్రత్యేక శ్రద్ధ చూపి స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి గ్రేవ్ కేసుల సంఖ్య తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ఆగష్టు డెడ్ లైన్ పెట్టుకుని ప్రతి పోలీస్ స్టేషన్ లో ఉన్న గ్రేవ్ కేసులు పూర్తి చేయాలన్నారు.

**ఎస్సీ, ఎస్టీ కేసులు:-** జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసులు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పూర్తిస్థాయిలో విచారించిన తర్వాత వాటి మీద చర్యలు తీసుకోవాలి అన్నారు.అంతేకాకుండా ఎస్సీ ఎస్టీల కేసుకు సంబంధించి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్క కమ్యూనిటీ తో మాట్లాడాలన్నారు.ఎస్సీ, ఎస్టీ కేసు కు సంబంధించి ఫిర్యాదులను పూర్తిస్థాయిలో పరిశీలించి నిజ, నిజాలు బట్టి కేసు నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ సంబంధించి ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకున్నందుకు వెన్నుకాడనన్నారు.

**హౌస్ బ్రేక్ కేసులు:-**

హౌస్ బ్రేకింగ్ కేసులు గతంతో పోలిస్తే కొంచెం తగ్గాయి అన్నారు. ఈ మధ్యకాలంలో 75 మంది పాత నేరస్తులను అరెస్ట్ చేసామన్నారు. అంతేకాకుండా జైలు నుండి విడుదలైన పాత నేరస్థులపై నిరంతరము నిఘా పెట్టామన్నారు.నిరంతరం విజిబుల్ పోలీసింగ్ చేయడం వల్లన దొంగతనాలు కంట్రోల్ అవటం జరిగిందన్నారు. సబ్ డివిజన్ వారీగా పోలీస్ సిబ్బంది హౌస్ బ్రేకింగ్ కేసులను చేదించేందుకు టీములను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సంవత్సరం డిటెక్షన్ 70% ఉండాలని... రికవరీ 85 శాతం వచ్చే విధంగా ప్రతిఒక్క పోలీసు సిబ్బంది పని చేయాలన్నారు. ప్రతి ఒక్క ఆఫిసర్ నేలకు మూడు నుండి కేసులు ఛేదించే విధంగా ప్రణాళిక రూపొందించి.. వాటిని అమలు చేసే విధంగా కార్యచరణ చేయాలన్నారు.

**వైట్ కాలర్ నేరాలు సైబర్ నేరాలు:-**

ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్ళు, వైట్ కాలర్ నేరస్థులు సిద్దంగా ఉన్నారని అలాంటి వారి పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఓటిపి, డిజిటల్ అరెస్ట్ అంటూ వివిధ రకాలుగా ఫోన్స్ చేసి బేదిరిస్తున్నారని అలాంటి వారిపట్ల ప్రజలు భయపడాల్సిన అవకాశం లేదన్నారు.ఎవరైనా డిజిటల్ అరెస్టు అంటూ మీకు ఫోన్ చేస్తే వేంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసే విధంగా సైబర్ నేరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

**మర్డర్ ఫర్ గేయిన్ కేసులు:-**

మర్డర్ ఫర్ గేయిన్ కేసుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంతే కాకుండా డెకాయిట్ కేసులు, దారిదోపిడీ పాత కేసుల పెండింగ్ ఉన్న పోలీస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసులను వేంటనే ఛేదించాలని అలాంటి కేసుల పై నిర్లక్ష్యం చేయవద్దన్నారు.

**రోడ్డు యాక్సిడెంట్ నివారణ కోసం స్పెషల్ ఫోకస్ పెట్టండి:-**

రోడ్డు యాక్సిడెంట్ కేసు నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దృష్టి పెట్టాన్నారు. యాక్సిడెంట్ స్పాట్స్ గుర్తించి అక్కడ స్పీడ్ బేకర్స్, బ్యారిగేట్లు ఏర్పాటు చేయాలన్నారు. మనం చేసే ప్రయత్నం లో ఒక్క ప్రాణం కాపాడిన... ఆ కుటుంబానికి ఎంతో మేలు చేసినట్లే అన్నారు.అంతేకాకుండా హైవేకి కనెక్టివిటీగా ఆనుకుని ఉన్న గ్రామాలకు వెళ్లి హైవే మీదకు వచ్చే సమయంలో జాగ్రత్తగా ఊహించి వస్తే ఇలాంటి యాక్సిడెంట్లు జరగమని అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇది ఇలా ఉంటే సాయంత్రం మూడు గంటల నుంచి 6 గంటల మధ్య సమయంలోనే యాక్సిడెంట్లు ఎక్కువ జరుగుతున్నాయని ఆ స్పాట్లను గుర్తించి ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని ఉంచాలన్నారు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు:-

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పైన ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించడం వల్ల మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. కోర్టు మోనటరింగ్:- ఎప్పటికప్పుడు కోర్ట్ మోనిటరింగ్ సిస్టం ఏర్పాటు చేయడం ద్వారా వివిధ కేసులలో నేరస్తులకు శిక్షలు పడుతున్నాయన్నారు.గతంతో పోలిస్తే వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడుతున్నాయన్నారు కన్విక్షన్ రేటు పెరిగినాదన్నారు. రానున్న రోజుల్లో వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

**ఈగల్ క్లబ్స్ ఎర్పాటు:-**

ఈగల్ క్లబ్ లను ఎర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా గంజాయి, మాధక ద్రవ్యాలు పై కాలేజీలు, స్కూల్స్ లో అవగాహన కల్పిస్తున్నమన్నారు..

గంజాయి , మాదకద్రవ్యాల వినియోగం వల్లన జరిగే అనార్థాలకు సంబంధించ విద్యార్థులలో అవగాహన కల్పిస్తున్నమన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఇప్పటికే గంజాయి సేవిస్తున్న వారితోపాటు గంజాయి విక్రయిస్తున్న అనేక మందిని అరెస్టు చేస్తున్నామని ఎన్ ఫోర్స్ మెంట్ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసెక్యూటర్స్ శ్రీమతి సంధ్య గారు, శ్రీ కేదారినాథ్, శ్రీ జయ శేఖర్,శ్రీ ప్రేమ సాగర్,శ్రీమతి నిర్మల,కుమారి. శిరీష గారు,అదనపు ఎస్పీలు శ్రీ ఐ రామకృష్ణ, తిరుమల. శ్రీ కె. రవి మనోహరాచారి పరిపాలన, సబ్ డివిజన్లోని డిఎస్పీలు సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రతి రైతు కుటుంబానికి భరోసా కలిగించేలా పాలన కొనసాగుతుంది

**కావలి నియోజకవర్గంలో రూ.12,03,55,000 అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ నిధులు విడుదల. అధికారులతో కలిసి మెగా చెక్కును రైతులకు అందజేసిన ఎమ్మెల్యే.**







**కావలి పెన్ పవర్–( ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 2**

ప్రతి రైతు కుటుంబానికి భరోసా కలిగించేలా పాలన కొనసాగుతుందని, ప్రతి రైతుకు అండగా ఉంటానని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి పట్టణంలోని కలయిక కల్యాణమండపం లో వ్యవసాయ శాఖ ఏడి. సిహెచ్ నాగరాజు, ఏ.ఓ ఏ లలిత. ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గానికి రూ.12,03,55,000 రూపాయలు మంజురు కావడంతో మెగా చెక్కును అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అర్హులైన ప్రతి రైతు అకౌంట్ లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కావలి చరిత్ర లో ఎన్నడు లేని విధంగా రైతులకు రెండో కారు పంటకు నీరు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రకృతి పులకించిపోయి సకాలంలో వర్షాలు కురుస్తున్నాయి అన్నారు. జిల్లా లో సోమశిల, కండలేరు డ్యామ్ లు రావడానికి కారణం టీడీపీ ప్రభుత్వమని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కృషి ఫలితమని అన్నారు. నేడు కావలి నియోజకవర్గంలో అన్ని చెరువుల్లో పుష్కలంగా నీరు ఉన్నాయన్నారు. రైతుల భవిష్యత్తు బాగుండాలనే



ఆశయంతో 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. రైతులకు సహాయం చేయడం మా ప్రభుత్వ ధ్యేయమని, రైతుల పట్ల శ్రద్ద చూపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, పీఎం మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 6,000 రూపాయల సాయాన్ని అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 14,000 రూపాయలను మూడు విడతల్లో చెల్లించనుందన్నారు. మొదటి విడతగా 7,000 రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా 47 లక్షల రైతు కుటుంబాల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. పంట సాగు కోసం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు సబ్సిడీలో అందించనున్నట్లు పేర్కొన్నారు. నీటి వనరులు, వర్షపాతం ఈ సీజన్‌లో అనుకూలంగా ఉండటంతో రైతులకు అనుకూల పరిస్థితులు ఏర్పడినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో రైతులు ఎదుర్కొన్న కష్టాలు తిరిగి రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం ప్రభుత్వ కట్టుబాటుకి నిదర్శనమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతుల సమస్యలను అర్థం చేసుకోకుండా, దోచుకునే పాలన సాగించాయన్నారు. మేము రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, మంత్రులు కలిసి రైతుల సమస్యలను పరిశీలించి పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి శ్రావణ్ కుమార్, ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి, ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధు బాబు నాయుడు, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, కార్యదర్శి జ్యోతి బాబురావు, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రైతులు, రైతు నాయకులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వి.ఐ.పి రోడ్డు అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 02**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళున్నదని, అభివృద్ధిలో భాగంగా నేడు వి.ఐ.పి రోడ్డు రహదారి అభివృద్ధికి రూ. 3కోట్లతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... గడిచిన 5 సంవత్సరాలుగా వైసిపి నేతలు ఈ రోడ్డు అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదు. 21, 25 రెండు డివిజన్లలో ఇప్పుడు అభివృద్ధి స్పష్టంగా కనపడేలా మారుతుంది. ఇది ప్రజల సహకారంతోనే సాధ్యమైంది. ఇదే మన అభివృద్ధి దిశగా వేస్తున్న బలమైన అడుగు. అభివృద్ధిలో భాగంగా దాదాపు రూ. 2.91 కోట్లతో మూడు కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణంను హైవే దాకా బిటి రోడ్డుగా విస్తరించటం అదేవిధముగా ఒక కాల్వ (డ్రైనేజీ) నిర్మాణం, దీని కోసం అదనంగా రూ. 50 లక్షలతో పనులు చేపట్టాము. గతంలో టెండర్ అనంతరం కొన్ని టెక్నికల్ ఇబ్బందుల వల్ల (కాంట్రాక్టర్ మార్పులు, పేపర్ వర్క్) కాలవ పనులు నిలిచిపోయాయి. ఇప్పుడు కొత్త టెండర్ ద్వారా అన్ని పనులూ తిరిగి ప్రారంభమయ్యాయి. గతంలో హైవే నుంచి హెవీ వెహికల్స్ ఇక్కడికి రావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. ఈ రహదారిని డైవర్షన్ చేసి, వీటిని నియంత్రించేందుకు కృషి చేస్తాము. అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న మేయర్, అధికారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు.

## వేపకంపల్లి టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా బోల్నేడి. కనకదుర్గ శ్రీనివాసరావు

**కనకదుర్గకు పార్టీ బిఫారమ్ అందజేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి**



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 2**

వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఉపఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నేపథ్యంలో వేపకంపల్లి ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా బోల్నేడి. కనకదుర్గ శ్రీనివాసరావు ను ఖరారు చేస్తూ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి శనివారం కనకదుర్గ శ్రీనివాసరావు లకు పార్టీ తరపున బిఫారమ్ అందజేశారు. అనంతరం కనకదుర్గ శ్రీనివాసలతో కలిసి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఎన్నికల అధికారికి బిఫారమ్ ను అందజేశారు. గతంలో ఎంపీటీసీ, వైస్ ఎంపీపి గా పనిచేసిన కోకా. అక్కమ్మ అనారోగ్య కారణంతో మృతి చెండటంతో ఇక్కడ ఎన్నిక అనివార్యం అయింది.

## టిడ్కో ప్లాట్లకు గాను 5052 ప్లాట్లు రిజిస్ట్రేషన్ -కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.02**



ఈ నెల 20వ తేదీలోపు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తైనవారు కేటాయించిన గృహాలలో నివాసం ఉండాలని, లేకుంటే కేటాయింపు రద్దు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అడవితక్కెల్లపాడు, వెంగళాయపాలెంలోని 7472 టిడ్కో ప్లాట్లకు గాను 5052 ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరిగిందని, వాటిలో కేవలం 1565 ప్లాట్లలోని నివాసం ఉంటున్నారన్నారు. లబ్దిదారులు తమకు కేటాయించిన ప్లాట్లలో తాము నివాసం ఉండకుండా ఇతరులకు అద్దెకు ఇస్తున్నారని, అద్దెకు ఉంటున్నవారు అసాంఘీక కార్యక్రమాలు చేస్తూ చుట్టుపక్కల నివాసితులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. అటువంటి ప్లాట్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రిజిస్ట్రేషన్ జరిగిన ప్లాట్ల లబ్దిదారులు తప్పనిసరిగా కేటాయించిన ప్లాట్లలో నివాసం ఉండాలన్నారు.

# మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం..డా. పాశిం సునీల్ కుమార్

**గూడూరు, పెన్ పవర్, జూలై 2**

గూడూరు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పిఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం కింద గూడూరు నియోజకవర్గంలోని 22,217 మంది అర్హులైన రైతులకు రూ.14.91 కోట్లను మంజూరు చేసి, మొదటి విడతగా ప్రతి రైతు ఖాతాలో రూ.7,000 జమ చేశామని తెలిపారు.

**మండలాలవారీగా వివరాలు:**


గూడూరు – 5188 మందికి రూ.3.40 కోట్లు

చిల్లకూరు – 4591 మందికి రూ.3.12 కోట్లు

కోట – 3745 మందికి రూ.2.51 కోట్లు

వాకాడు – 3795 మందికి రూ.2.51 కోట్లు

చిట్టమూరు – 4898 మందికి రూ.3.37 కోట్లు. ఇంతకు ముందు తల్లికి వందనం పథకం అమలయ్యిందని, చదువుతున్న విద్యార్థులకు రూ.15,000





చొప్పున అందించినట్టు గుర్తు చేశారు. మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీన, టిడిపి నాయకులు అబ్దుల్ రహీం, పులిమి శ్రీనివాసులు,శీలం కిరణ్,పులిమి శివ,అరుణ్, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం -రైతు సంక్షేమ ప్రభుత్వం

**నరసరావుపేట నియోజకవర్గంలో రైతుల ఖాతాల్లో రూ.14.30 కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ ఇస్సపాలెంలో చెక్కు పంపిణీ -చేసిన నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్ట్ 2:**

రైతులు బాగుంటేనే అన్ని వర్గాల ప్రజలు బాగుంటారని నరసరావుపేట ఎమ్మెల్యే డాకఎర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం నరసరావుపేట మండలం ఇస్సాపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభ'లో ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాకఎర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ముందుగా రైతులకు నరసరావుపేట నియోజకవర్గంలో విడుదలైన రూ. 14.30కోట్ల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభ'త్వం రైతుల సంక్షేమం కోరుకునే ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి మాట్లాడారు. రాష్ట్రఎవ్యాప్తంగా అన్నదాత సుఖీభ'వ పథకం కింద అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో డిబిటి (డైరెక్ఎ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో నగదు జమ చేయబడిందన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో అన్నదాత సుఖీభ'వ మరియు పీఎం కిసాన్ పథకాల కింద మొత్తం రూ. 14.30 కోట్ల నిధులను విడుదల చేసినట్లు ప్రకటించారు. ఈ నిధులను చెక్కుల రూపంలో అర్హులైన రైతులకు అందజేశారు. కేంద్ర మరియు రాష్ట్రఎ ప్రభ'త్వాల భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ పథకాల ద్వారా ఒక్కో రైతుకు రూ. 7,000 నగదు జమ చేయబడినట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తంలో పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభ'త్వం రూ. 2,000 మరియు అన్నదాత సుఖీభ'వ పథకం కింద రాష్ట్రఎ ప్రభ'త్వం రూ. 5,000 అందిస్తోందన్నారు. అన్నదాత సుఖీభ'వ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభ'త్వం చిన్న, సన్నకారు మరియు కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రవేశపెటిఎన ఒక ప్రధాన సంక్షేమ కార్యక్రమం అని అన్నారు. ఈ పథకం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజనతో అనుసంధానం చేయబడి, రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా పెటుఎకుందన్నారు. ఈ నిధులు రైతులు ఖరీఫ్, రబీ పంటల సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పంటల సంరక్షణ ఖర్చులు మొదలైన



వాటికి ఉపయోగపడతాయని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్రఎ ప్రభ'త్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. రైతులు దేశానికి వెన్నెముక. వారి ఆర్థిక భ'రోసా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభ'త్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభ'వ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పీఎం కిసాన్ పథకంతో కలిపి ఈ నిధులు రైతులకు పెటుఎబడి సాయంగా ఉపయోగపడతాయి, అని ఆయన అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఈ పథకం కింద 20,425 మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 7,000 చొప్పున జమ చేయబడినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొత్తం రూ. 20,000 ను మూడు విడతలుగా సంవత్సరానికి రైతులకు అందజేయడం జరుగుతుందని, ఈ మొత్తంలో పీఎం కిసాన్ ద్వారా రూ. 6,000 మరియు అన్నదాత సుఖీభ'వ ద్వారా రూ. 14,000 రాష్ట్రఎ ప్రభ'త్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సమన్వయకర్త రంగిశెటిఎ రామకృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయరంగ చరిత్రలో సరికొత్త సువర్ణాధ్యాయానికి కూటమి ప్రభ'త్వం నాంది పలికింది

**ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య**




**వేటపాలెం,పెన్ పవర్, ఆగస్ట్ 2**

అన్నదాత సుఖీభ'వ పథకాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శనివారం వేటపాలెం మండలం పాపాయపాలెంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని 7500 మంది రైతులకు మొదటి విడతగా రూ.4.60 కోట్ల ఆర్థిక సాయం అందిందని ఆయన ఈ సందర్భంగా జరిగిన సభ'లో చెప్పారు. చంద్రబాబు ప్రభ'త్వం చెప్పింది చేస్తుందన్నారు. రైతుల సంక్షేమానికి మరిన్ని పథకాలను కూడా అమలు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు,పాపాయిపాలెం సెక్రెటరీ పూర్ణ కుమారి,అగ్రికల్చర్ ఏవో సరిత మరియు అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్సపాలెం మహంకాళి అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే డాకఎర్ చదలవాడ అరవింద బాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగసుఎ 2**

నరసరావుపేట ఎమ్మెల్యే డాకఎర్ చదలవాడ అరవింద బాబు శనివారం ఇస్సపాలెం గ్రామంలోని మహంకాళి అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆలయ పరిసరాలను పరిశీలించి, భ'క్తుల సౌకర్యాల గురించి అధికారులతో చర్చించారు.



